

తోపులాటలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని కోనవానిపాలెం సమీపంలో జరిగిన తోపులాటలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు నక్కపల్లి రూరల్ సీఐ ఎల్. రామకృష్ణ తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం ఈ నెల 8 తేదీన రాత్రి పది గంటల సమయంలో కరక సత్తిబాబు ధారబోయిన అప్పారావు ల మధ్య గొర్రెల కాచే విషయంలో మాట మాట పెరిగి చేత్తో తోసుకోవడంతో కరక సత్తిబాబు అనే వ్యక్తి రోడ్డుపై వెనకకు పడిపోవడం జరిగింది. దీంతో తలకు గాయం అవడంతో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యం పొందుతూ 19వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో మరణించినట్లు సిఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన ధారబోయిన అప్పారావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించినట్లు సిఐ వెల్లడించారు.

ఈనెల 25 వరకు 'అన్నదాత సుఖీభవ' పొడిగింపు

విశాలాంధ్ర-కే కోటపాడు : ఈనెల 25 వరకు అన్నదాత సుఖీభవ పథకం పొడిగించినట్లు స్థానిక వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతులంతా తమ భూమి వివరాలతో ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. బుధవారం కే కోటపాడు రైతు సేవా కేంద్రంలో వివరాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రెవిన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్లో నమోదు చేయబడిన రైతుల భూముల వివరాలు సరైనవా అన్నది పరిశీలిస్తారని అన్నారు. ప్రతి రైతు తన భూమికి సంబంధించి 1 బి, ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం రైతు సేవా కేంద్రంలో అందజేయాలన్నారు. గ్రామస్థాయిలో ఆమోదించిన జాబితాలను మండల స్థాయిలో వ్యవసాయ అధికారి సరిచూసి తర్వాత జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. వీటి ప్రకారం రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పెట్టుబడి సాయం అందుతుందన్నారు. ప్రభుత్వం వివరాల నమోదుకు మరో ఐదు రోజులు పొడిగించినందున రైతులు భూమికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా అందజేయాలని కోరారు.

సంపద తయారీ కేంద్రాలతో పంచాయతీలకు అదనపు ఆదాయం

- సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో శిరీషరాణి

విశాలాంధ్ర-మునగపాక: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలతో గ్రామాలకు అదనపు ఆదాయం లభిస్తుందని జిల్లా పంచాయతీశాఖ అధికారిణి ఆర్.శిరీషరాణి తెలిపారు. బుధవారం మునగపాక, తిమ్మరాజుపేట గ్రామాలలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. తడి చెత్త,పొడి చెత్తను వేరుగా ప్రజల నుంచి సేకరించాలన్నారు.తడి చెత్తతో వర్మీకంపోస్టు తయారు చేసి రైతులకు విక్రయించాలన్నారు. ఈఎరువుతో మంచి పంటలు పండించవచ్చునని చెప్పారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్డీ పి.ఈశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పి.నాగేశ్వరావు, ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.

సబ్బవరంలో భారత సైనికులకు మద్ధతుగా తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-సబ్బవరం : భారత సైనికులకు మద్దతుగా పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గండి బాబ్జి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ని బుదవారం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ముఖ్య అతిథి గా విచ్చేసారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జంక్షన్ నుండి ఇరువాడ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు,గండి బాబ్జి మాట్లాడుతూ భారత సైనికులకు మద్దతు పలికి దేశ సమగ్రతను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గండి వంశీ దీప్, గండి ముత్యాల నాయుడు,బర్నికాన సాయినాదరావు, గండి దేముడు, కోటాన అప్పారావు, పీబివిఎస్ ఎన్ రాజు, రెడ్డి నారాయణరావు, రౌతు శ్రీనివాసరావు, మొల్లి ముత్యాల నాయుడు, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

గ్రంథాలయం అధికారి వి.శిరీష

విశాలాంధ్ర-సబ్బవరం : గ్రంథాలయాలు విద్యార్థుల జ్ఞాన సముపార్జన, సామాజిక వికాసానికి ఎంతగానో దోహదపడుతు న్నాయని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వి.శిరీష అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాల్లో బుధవారం విద్యార్థులకు న్యూస్ పేపర్ చదవడం, యోగ దినోత్సవం సందర్భంగా యోగాసనాలు, సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు. గ్రంథాలయాల విశిష్టత, పుస్తకపఠనం ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. రోజులో కనీసం ఒక గంట సేపయినా గ్రంథాలయాలకు వచ్చి చదవడం అలవాటు చేసుకోవడం ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ పర్సన్ రత్నకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అడ్డ రోడ్డులో మినీ మహానాడు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో అడ్డురోడ్డు జాతీయ రహదారి పక్కన మినీ మహానాడు ఏర్పాట్ల పూర్తి చేశారు. గురువారం పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో జరిగే మహానాడు ఏర్పాటు చేస్తూ పార్టీ నాయకులు పార్టీ జెండాలు ఫ్లెక్సీలు కట్టారు జర్మనీ టెక్నాలజీ టెంట్ తో సభా స్థలం ముస్తాబు చేశారు. వచ్చే వాహనాలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేయడంతో పాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక శాసన సభ్యురాలు అయిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్రతోపాటు జిల్లాలో టిడిపి ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు హాజరవుతారని స్థానిక నాయకులు తెలిపారు.

చక్క అప్పారావు మాస్టర్ సేవలు మరువలేనివి

మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ

విశాలాంధ్ర-యస్.రాయవరం : సీనియర్ ఉపాధ్యాయులు చక్క అప్పారావు మాస్టారు సేవలు మరువలేనివని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు .బుధవారం మండలంలోని అడ్డు రోడ్డులో ఏర్పాటుచేసిన సంతాప సభలో అప్పారావు మాస్టారుకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పనిచేసిన సమయంలో ఆయన సేవలు ఎంతో మందికి ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు ధర్మారావు, ఎస్.దుర్గాప్రసాద్, సింహాచలం, అప్పలరాజు, వీరభద్రరావు, ప్రసన్న కుమార్, హుస్సేన్, వరప్రసాద్, సత్యనారాయణ, రామకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

మండల యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో బుధవారం సబ్బవరం మండల యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం బరిణికాన సాయినాథరావు (బాబురావు) ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కోన సోమేశ్వరరావు,ఉపాధ్యక్షుడిగా చట్టి తాతారావు,ఉపాధ్యక్షుడిగా మొల్లి కనకరాజు, ప్రధాన కార్యదర్శిగా నమ్మి అప్పారావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా రోమల వెంకటేష్, కార్యదర్శులుగా శివన్నారాయణ,ఉప్పులి దుర్గారావు,కోన రాము, జాయింట్ సెక్రటరీగా సారిపల్లి నాగరాజు, కోశాధికారిగా ఉప్పులి రాజు, జాయింట్ ట్రెజరర్ నెక్కెళ్ళ సన్యాసినాయుడు లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ పెద్దలు కోరాడ శ్రీనివాసరావు, పల్లా తాతారావు, పల్ల కృష్ణ,ఈపు అప్పలరాజు, పల్ల సన్యాసిరావు, పి. రాంబాబు, పల్ల శ్రీరాములు, గజ్జి నర్సింగరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : మీరు ఇకపై మీ ఎఫ్ఐఆర్ ను వేగంగా, సులభంగా డిజిటల్ రూపంలో పొందడమే కాకుండా పోలీస్ స్టేషన్‌కు వెళ్లే అవసరం లేకుండానే మీ మొబైల్ నుండే పోలీస్ సేవలను పొందవచ్చని ఎస్పీ తుహించిన సిన్హా తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా "ప్రజల సేవలో స్మార్ట్ పోలీసింగ్ ఇప్పుడు వాట్సాప్‌లోనే" కార్యక్రమం ప్రారంభించిందని ఈ కొత్త డిజిటల్ సేవల ద్వారా ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా సేవలు అందించడం లక్ష్యంగా రూపొందించాలని తెలిపారు.

పోలీస్ సేవలు పొందడం ఎలా...?

మీ మొబైల్ నుంచి 95523 00009 నెంబర్‌కు అని వాట్సాప్‌లో మెసేజ్ చెయ్యాలని వచ్చిన మెనూ నుంచి పౌర సేవలు ఎంపిక చెయ్యాలని,అందుబాటులో ఉన్న సేవల నుంచి మీరు అవసరమైన సేవను ఎంచుకోవాలని తెలిపారు. ఉదాహరణకు ఎఫ్ఐఆర్ డౌన్లోడ్, ఎఫ్ఐఆర్ స్థితి తెలుసుకోవడం. అవసరమైన వివరాలు నమోదు చేసి సమర్పించండి. వెంటనే మీ మొబైల్‌ఫోన్‌లో ఎఫ్ఐఆర్‌ను డౌన్లోడ్ చేసుకోవచ్చు లేదా దాని స్థితి తెలుసుకోవచ్చు అన్నారు. పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ డిజిటల్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరుతున్నాం. అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత సమాచారం, పాంప్లెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

పిడుగుపాటుకు దెబ్బతిన్న పిల్లర్

విశాలాంధ్ర-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో నూతిగట్టు మల్లేశ్వరరావు ఇంటి నైరుతి గోడపై పిడుగు పడి, గోడ డ్యామేజ్ అయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవగా, గోడపై పిడుగు పడింది. పిడుగు పడిన చోటుకు ఇంటిలో విద్యుత్ వైర్లు,ఇన్వెటర్ కాలిపోయింది. ఆసమయంలో చుట్టుపక్కల కరెంటు షాక్ గురి చేసింది.

వేసవి శిక్షణా శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరముల సందర్భముగా బుధవారం బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జగన్ రామాయణంలోని విశేషాల గురించి చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరూ రామాయణం గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో11 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

23న విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-యలమంచిలి : 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం ఈనెల 23వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మిలటరీ కాలనీ, కొత్త పేట, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మైన్ రోడ్, ద్వారకానగర్, నెహ్రూనగర్, ఎర్రవరం, కొత్త ఎర్రవరం, లైన్ కొత్తూరు, సోమన్నపాలెం, సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం, కొత్తపాలెం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

గాదిరాయిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం గాదిరాయిలో బుధవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. సందర్భంగా కాలువల్లోని పూడికను తీయించారు. అనంతరం బ్లీచింగ్ చెల్లించి శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో పర్యవేక్షించారు. ప్రస్తుతం గ్రామాల్లో వర్షాలు పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో ఈ పనులను చేపట్టామని చెప్పారు.

నేడు సబ్బవరం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్

విశాలాంధ్ర-సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం జనసేన పార్టీ కార్యాలయంలో ఈనెల 22న గురువారం ప్రజాదర్బార్ నిర్వహించినట్లు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం సంబంధించి పెందుర్తి మండలం, సబ్బవరం మండలం, పరవాడ మండలం పెదగంట్యాడ మండలం మరియు జీవీఎంసీ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల యొక్క సమస్యల సంబంధించిన వినతి పత్రాలు మరియు ఫిర్యాదులు స్వీకరించి అధికారులతో చర్చించి త్వరితగతన పరిష్కరించడం జరుగుతున్నదని తెలియజేసారు.గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడినని తెలిపారు. ఫిర్యాదు దారుడు తప్పనిసరిగా వారి యొక్క లిఆధార్ నంబర్‌లి మరియు లిమొబైల్ నంబర్నులి మీరు సమర్పించే వినతి పత్రంలో నమోదు చేయవలసిందిగా కోరారు.

ప్రజల సమస్యలు పరిష్కారానికే జనవాణి

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో అచ్యుతాపురం మండల పరిధిలో గల పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. దీనిలో భాగంగా సీఎం రిలీఫ్ చెక్కులను 13 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

వందేమాతరం నినాదాలతో హోరెత్తిన ఎల్లవరం

- జాతీయ జెండాలతో తిరంగా భారీ ర్యాలీ

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర

విశాలాంధ్ర-గొలుగొండ : ఆపరేషన్ సింధూరం విజయాన్ని పురస్కరించుకొని భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరిచే రాజకీయ ఉద్యమంగా దేశవ్యాప్తంగా చేపట్టిన తిరంగా యాత్ర ప్రజల్లో దేశభక్తిని రగిలించింది. బుధవారం గొలుగొండ మండలం ఎల్లవరంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని రక్షించే బాధ్యతను బుజస్కంధాలపై వేసుకున్న నేతలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమిని అధికారంలోకి తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల అమాయక ప్రజలపై దాడి చేసిన ఘటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆపరేషన్ చింతూరు పేరుతో దీటైన సమాధానం ఇచ్చారన్నారు. పాకిస్తాన్ సైన్యం ఎన్ని కుట్రలో కుతంత్రాలు చేసిన భారత సైనికులు ధైర్యంగా ఎదిరించి పోరాడిన తీరును విజయ్ దేశభక్తితో కొనియాడారు. అలాగే నర్సీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పిలుపుమేరకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. సైనికుల రక్షణ నిధికి శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తన వంతుగా ఒక నెల జీతం సహకారం అందించడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో ప్రతి పౌరుడు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేష్ ధనిమిరెడ్డి మధు మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే తమ ప్రభుత్వం ధ్యేయం

అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు

విశాలాంధ్ర-సబ్బవరం : అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు దూసుకెళ్తుందని అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు అన్నారు. మండలంలోని ఇరువాడ దరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన పెందుర్తి నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. అలాగే సంక్షేమము, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వం ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. తమ ప్రభుత్వం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిస్తుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో నిత్యం పనిచేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేస్తుందని, వచ్చే ఆగస్టు నుండి మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే బడి పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసేందుకు సన్నహాలు చేసినట్లు తెలిపారు. అంతకుముందు పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి మాట్లాడుతూ మినీ మహానాడులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను తీర్మానం చేసి జిల్లా పార్టీ అధ్యక్షుడు ద్వారా మహానాడుకు పంపించడం జరుగుతుందన్నారు. అలాగే రేషన్ కార్డులు విభజనపై సాధికారిక సర్వే వలన కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని దీనికి పరిష్కరించాలని ఓ కార్పొరేటర్ బాబ్జి దృష్టికి తీసుకురాగా దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే పంచ గ్రామాల సమస్య,అర్బన్,రూరల్ హౌసింగ్ కు సంబంధించిన సమస్యను పార్టీ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అలాగే సబ్బవరం మేజర్ పంచాయతీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మండల టిడిపి అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు గండి బాబ్జి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు నోడగల కృష్ణ,మండల టిడిపి అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసరావు, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి వసంత శంకర్రావు, మొల్లి ముత్యాలనాయుడు, యువనాయకులు గండి వంశీ దీప్, టిడిపి నేతలు భరణికాన బాబురావు, గండి దేముడు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, పిబివిఎస్ఎన్ రాజు, కోటాన అప్పారావు, రెడ్డి నారాయణరావు, మాసవరపు అప్పలనాయుడు, కోరాడ శ్రీనివాసరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి నీ సినిమాలు ప్రజలుచూసే పరిస్థితి లేదు : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర-అనకాపల్లి : యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఐదు సంవత్సరాలు సినిమా చూపించినందుకు ఆంధ్రప్రదేశ్లో తాడేపల్లి ప్యాలెస్ బెంగళూరు యలహంక ప్యాలెస్ కి సెటిల్ సర్వీస్ చేయమని ప్రజలు తీర్పు ఇచ్చినప్పటికీ ఇంకా సినిమా మీద మోజుతో 2.0 చూపిస్తామని తన కార్యకర్తలను నమ్మించి మోసం చేస్తున్నాడని మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ని సమాజం తిరస్కరించిన ఇంకా ఇతను లో మార్పు రాలేదని అన్నారు. ఐదు సంవత్సరాలు పోలీస్ అధికారులను ఐఏఎస్ ,ఐపీఎస్ లను బెదిరించి, భయపెట్టి, డబ్బులు ఆశ చూపి అక్ర మార్గంలో వినియోగించుకొని నేడు కూటమి ప్రభుత్వంలో చేసిన తప్పులు తెలుసుకొని అధికార యంత్రాంగం ఈ పది మాసాలలో చట్టపరంగా గతంలో చేసిన నేరాలను విచారణ చేసి అరెస్టులు చేసి జైలుకు తరలించడం అన్ని జగన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని, జగన్ రెడ్డిని అవినీతి అక్రమాలకు పాల్పడిన వారందరినీ తెలుగుదేశం వర్గీయులుగా సాక్షి మీడియాలో కథనాలు రాసి వండి వార్చి ప్రజలకు అబద్దాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, తాను నమ్ముకున్న సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మడం లేదని ఉద్దేశంతో సినిమా కథలు తనకు హింసను ప్రేరేపించే కార్యకర్తలను పిలిపించుకొని ఇప్పటికీ అమరావతిపై విషం కక్కుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను హత్యలు చేస్తున్నారని ఇదంతా జగన్ రెడ్డి ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయని, తిరిగి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని, మూడు సంవత్సరాల కళ్ళు మూసుకుంటే అధికారంలోకి వస్తామని పగటి కలలు కనుతున్నాడని మాయమాటలు మాజీ మంత్రులు నలుగురైదురు తప్ప తక్కిన వారంతా జనసేన టిడిపి వైపు చూస్తున్నారని కొంతమంది ఇప్పటికే చేరిపోయారని, వలసలు ఆపడానికి సినిమా కథలు చెప్పుకుంటున్నాడని నాగ జగదీష్ మండిపడ్డారు. ఎంతసేపు అధికారులకు బట్టలు ఊడదీస్తామని, సప్త సముద్రాలు అవతల ఉన్నా శిక్షిస్తామని, తన కార్యకర్తలకు మీపై కేసులు పేర్లు రాసుకోమని సముదాయించడం చూస్తుంటే, తన పార్టీని ఉనికి దిగజారి పోవడం చూసి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, ఇతను ఐదు సంవత్సరాలలో ప్రజాధనాన్ని దుర్వినియం చేసి, మోసాలు చేసి అబద్ధాలు చెప్పి, రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించి, 3500 కోట్లు తన ప్యాలెస్ కి తరలించారని, హవాలా మార్గంలో 400 కేజీల బంగారాన్ని కొనుగోలు చేస్తున్నట్లుగా ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, ఈ దేశంలో ఎవరికీ తెలియలేని నేర ప్రవృత్తి నేరాలు చేయడం ఇతనికే తెలుసునని, చట్టం నుంచి నేరస్తులకు పాఠాలు నేర్పుతూ ప్రతి ఒక్కరికి తెలియదు, గుర్తులేదు, మరిచిపోయానని ట్రైనింగ్ ఇచ్చి పంపిస్తున్నాడని, ఎన్ని కుయుక్తులు పన్నిన చట్టం ముందు దోషులుగా నిలబడవలసిందేనని, ఇప్పటికే తన స్నేహితుడు గాలి జనార్ధన్ రెడ్డి 7 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష కోర్టులు విధించి చంచలగూడ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారని, మద్యం కేసులో రాజ్ కసిరెడ్డి పై ఈడీ కేసు నమోదు అయిందని, త్వరలో జగన్ రెడ్డి అరెస్టు కావడం తధ్యమని తిహార్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. రాష్ట్రంలో జరిగిన నేరాలు పై విచారణ జరిపిస్తున్న ఏసీబీ గాని సిఐడి గాని ఏ న్యాయ విచారణ చేసిన దానికి సూత్రధారి పాత్రధారి జగన్ రెడ్డి పేరే చివరికి కనబడుతుందని, నేరం చేసిన వాళ్ళకి శిక్షలు తప్పదని నాగ జగదీష్ అన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

విశాలాంధ్ర-యలమంచిలి : హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, 10,000/- జరిమానా విధిస్తూ విశాఖపట్నం, 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీమతి పి.గాయత్రీ దేవి తీర్పు వెల్లడించారని ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు. మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారిపై దుర్గాలమ్మ దేవాలయం సమీపంలో 2015 నవంబర్ 30న గుర్తు తెలియని మృతదేహాన్ని కోసం ఎలమంచిలి గ్రామ రెవెన్యూ అధికారి జగుమంతరి చిరంజీవరావు ఇచ్చిన సమాచారం మేరకు 2015 జనవరి ఒకటిన సెక్షన్ 174 సి ఆర్ పి సి కింద కేసు నమోదు చేయగా, అనంతరం సెక్షన్‌లను 302, 379 ఐపీసీగా మార్చి దర్యాప్తు చేశారని తెలిపారు. విజయవాడకు చెందిన ఫిర్యాదుదారు పాశం చంద్ర రామలింగేశ్వర నగర్, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు: ఆయన తండ్రి పాశం మల్లికార్జున రావు (40 సంవత్సరాలు) తమ వాహనంతో (లారీ) పెయింట్ లోడుతో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని చిలుగూరు వెళ్ళారు. అతని వెంట డ్రైవర్ సహాయకుడు , ముద్దాయి పిండి నాగరాజు (రామలింగేశ్వర నగర్, విజయవాడ, కూడా ఉన్నాడు.) చిలుగూరు చేరుకొని పెయింట్ అన్లోడు చేసిన తర్వాత, కోల్‌కతాలో టీపొడి లోడును తీసుకొని బెంగళూరు వెళ్తుండగా, ప్రయాణంలో పిండి నాగరాజు మద్యం సేవించడంతో, మృతుడు అతన్ని మందలించి కొట్టాడు. దీనితో బాధితుడు పిండి నాగరాజుపై కోపంతో కక్ష పెంచుకున్నాడు.

ఆ కక్షతో 2015 నవంబర్ 30న తెల్లవారుజామున 2:00 గంటల సమయంలో, లారీని దారిపక్కన నిలిపి, మృతుడు నిద్రలో ఉండగా జాకీ రాడ్‌తో తలపై కొట్టి హత్య చేశాడు. అనంతరం మృతుడి జేబులో ఉన్న నగదు రూ.4,530/-, సెల్ ఫోన్‌ను అపహరించి, మృతదేహాన్ని ఎన్.హెచ్ 16, దుర్గమ్మ గుడి, ఎర్రవరం గ్రామం, ఎలమంచిలి వద్ద రోడ్డుపక్కన పడవేసి, లారీతో పాటు టీ పొడి లోడును (మొత్తం విలువ రూ.24,09,530/-) తీసుకొని పారిపోయాడు. నాగరాజును .2015 డిసెంబర్‌లో అరెస్ట్ చేసి, మొత్తం అపహరించిన ఆస్తిని తిరిగి రికవరీ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. 2016 న అప్పటి ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పాత్ర దాఖలు చేశారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు సమర్ధించగా కోర్టు తీర్పును ప్రకటించింది. జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా అప్పటి దర్యాప్తు అధికారి ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు ని వాదన వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు కాండ్రేగుల జగదీష్, పి.పాపారావులను కేసు విచారణలో భాగమైన ఎలమంచిలి టౌన్ పోలీస్ సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సేల్ సిబ్బందిని అభినందించారు.

తెలుగు సాహిత్యంపై సిరివెన్నెలకు మక్కువ ఎక్కువ

విశాలాంధ్ర-అనకాపల్లి : విశాలాంధ్రబిఅనకాపల్లి స్థానిక సత్యాస్ లక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో సిరివెన్నెల సీతారామ శాస్త్రి 70 వ జయంతి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి, ఈ వేడుకలకు ముఖ్యఅతిధులు గా ప్రముఖ సినీ గేయ రచయిత, సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి , రచనా రాజహంస ఎర్రప్రగఢ రామకృష్ణ , యర్రంశెట్టి సత్యారావు మాస్టర్, సీతారామ శాస్త్రి సోదరులు శ్రీరామశాస్త్రి , వేంకట శాస్త్రి , సీతారామ శాస్త్రి సతీమణి పద్మావతి గారు హాజరు అయ్యారు, ముందుగా జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు తదుపరి గాయకులు సీతారామ శాస్త్రి రచనలు అందించిన పాటలు పాడారు, పౌర్ణమి చిత్రంలో భారత వేదమునా పాటకు డాన్స్ మాస్టర్ సురేష్ సారధ్యం నాట్యప్రదర్శన జరిగిన తర్వాత వేంకట శాస్త్రి అధ్యక్షత న సమావేశం ప్రారంభం అయ్యి చాలా అట్టాసంగా సాగింది, సభలో సభ్యులు, ప్రేక్షకులు అందరు దాదాపుగా 4 గంటల పాటు అలాగే ఉండిపోయారు వక్తలు మాట్లాడుతూ. సీతారామ శాస్త్రి ప్రస్థానం, ప్రయాణం,సాధించిన విజయలు, తెలుగు సాహిత్యం పై ఆయనకు ఉన్న మక్కువ కోసం వివరిస్తూ అయన జయంతి మహోత్సవన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కొణతాల రామకృష్ణ ఔన్నత్యాన్ని, ఆలోచనలని కీర్తిస్తూ ప్రసంగాలు జరిగాయి, రచనా రాజహంస ఎర్రప్రగఢ రామకృష్ణ మాట్లాడుతూ .రామకృష్ణ ని ఉద్దేశిస్తూ "శ్వేత కపోతం " అని అన్నారు. నేటి రాజకీయ పరిస్థితులలో ఒక మాట ఎవరిపైన తులకుండా, ఒక మచ్చ లేకుండా, చిన్నపాటి సంయమనం కోల్పోకుండా రాజకీయాలలో అత్యంత విలువలతో జీవించడం చాలా కష్టం అని అలాంటి వ్యక్తి కొణతాల రామకృష్ణ అని అన్నారు.రామజోగయ్య శాస్త్రి కూడా చాలా అద్భుతమైన ప్రసంగం అందించారు, కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా శ్రీరామశాస్త్రి రచించిన మనిషికి మారమ్మత్తు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు, కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ. సీతారామ శాస్త్రి గొప్ప రచయిత ఏ కాకుండా గొప్ప దేశ భక్తి కలవారు అని అయన రచనలు ద్వారా వచ్చిన పాటలు, సాహిత్యం సమాజాన్ని తట్టి లేపే విధంగా ఉంటాయి అని అలాంటి వ్యక్తి అనకాపల్లి లో పుట్టడం ఈ ప్రాంత వాసి కావడం అయన ఘనత ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించడం అనకాపల్లి ప్రజలు అందరికి గర్వకారణం అని అన్నారు, సిరివెన్నెల కళాపీఠం ఏర్పాటు చేసి వచ్చే ఏడాది నాటికీ " తానా " సభ్యులతో సంయుక్తంగా అనకాపల్లిలో సీతారామ శాస్త్రి విగ్రహ ఏర్పాటు కూడా చేస్తాం అని ప్రకటించారు. ఈ ప్రకటన మొత్తం సభలో అందరికి ఒక తెలియని అనుభూతి ఇచ్చింది తదుపరి రామజోగయ్య శాస్త్రి.కి సిరివెన్నెల సీతారామ శాస్త్రి స్మారక పురస్కారం అందించి సత్కరించారు, వచ్చిన అతిధులు అందరికి సీతారామ శాస్త్రి జ్ఞాపికలు అందచేశారు.